GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా
T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 213 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 18-03-2024 | పేజీలు : 4

## సీఎం రేవంత్ రెడ్డి విమానం
# ఎమర్జెన్సీ ల్యాండింగ్



**టీ మీడియా, మార్చి 16, హైదరాబాద్ :**
సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో టేకాఫ్ అయిన కొద్ది సేటికే శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ సాంకేతిక సమస్య కారణంగా రేవంత్ ముంబై ప్రయాణం దాదాపు గంటన్నర ఆలస్యమైనట్లు తెలుస్తోంది. కాగా ఇదే విమానంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ ఉన్నారు. ముంబైలో ఆదివారం జరగనున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ముంబైకి బయలుదేరారు. అయితే ఆయన ప్రయాణిస్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా ఇంజిన్ వేడెక్కడం గమనించిన పైలట్ వెంటనే విమానాన్ని ల్యాండ్ చేశారు. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చాలాసేపటి దాకా విమానాశ్రయంలోనే ఎదురుచూడాల్సి వచ్చింది. కాగా, దాదాపు గంటన్నర తర్వాత మరమ్మతులు పూర్తవ్వడంతో ఇండిగో విమానం బయలుదేరి ముంబై వెళ్లింది.

## ఎన్డీఏతో ఏపీని అభివృద్ధి పథంలో...
# పరుగులు పెట్టిస్తా

- తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పోరాడారు
- చంద్రబాబు చేరికతో మరింత బలం
- వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం
- ప్రజాగళం బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ

**టీ మీడియా, మార్చి 17, చిలకలూరిపేట:** ప్రాంతీయ ఆకాంక్షలు, దేశ ప్రగతి ప్రాతిపదికన ఎన్డీయే ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం బప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఏపీకి కేంద్రం ఎన్నో విద్యాసంస్థలను కేటాయించిందని గుర్తు చేశారు. "రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాం.. తిరుపతిలో ఐఐటీ, ఐఎస్సార్, విశాఖపట్నంలో ఐఐఎం, మంగళగిరిలో ఐఐపీఈ, ఎయిమ్స్ నిర్మించామని, విజయనగరం జిల్లాలో నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకే ఈ సంస్థలను స్థాపించాం' అని మోదీ పేర్కొన్నారు.

**తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పోరాడారు**

ఎన్నికలకు ముందే ఇండియా కూటమిలో పార్టీలు గొడవ పడుతుంటే, తర్వాత ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చుని హెచ్చరించారు. టీడీపి వ్యవస్థాపకుడైన ఎన్టీఆర్ ను ప్రజాగళం సభలో ప్రధాని మోదీ తలచుకున్నారు. 'శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అనగానే తెలుగునాట నందమూరి తారకరామారావు గుర్తొస్తారు అని గుర్తు చేశారు. పేదల కోసం, రైతుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని, అందించిన సేవల్ని మనం కచ్చితంగా గుర్తుచేసుకోవాలి అని సూచించారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పోరాడారని ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని పదే పదే దెబ్బతీసిన విషయాన్ని మరచిపోకూడదు' అని ఆయన వ్యాఖ్యానించారు.

**చంద్రబాబు చేరికతో మరింత బలం**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేరికతో ఎన్డీయే బలం మరింత బలపడిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం చంద్రబాబు, పవన్‌లు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఏపీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధిపథంలో దూసుకెళ్తామన్నారు.

జూన్ 4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు దాటాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజన్ తోనే మన లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. పేదల కోసం ఆలోచించేది ఎన్డీయే ప్రభుత్వమే.. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం



అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు. పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికాన్ని అధిగమించారని ప్రధాని మోదీ వివరించారు.

**వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం**

వికసిత్ భారత్.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ తమ లక్ష్యమని ప్రధాని మోదీ అన్నారు. నిన్న ఎన్నికల షెడ్యూలు వచ్చిందని.. జూన్ 4న ఫలితాలు వెలువడబోతున్నాయన్నారు. అయితే.. 4వ తేదీ ఫలితాల్లో ఎన్‌డీఏకు 400 మార్కు దాటుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మీ ఉత్సాహం చూస్తుంటే ఇప్పుడు మరోసారి అధికారంలోకి వచ్చినంత సంబురంగా ఉందన్నారు. ఇక.. కోటప్పకొండ స్వామివారి సాక్షిగా విష్ణు, ఈశ్వర, బ్రహ్మ త్రిమూర్తల ఆశీర్వాదం లభించిందన్నారు. నాలుగు వందలు దాటాలి.. ఎన్‌డీఏకు ఓటు వేయాలని మోదీ తెలుగులో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. కాగా, చిలకలూరిపేట బొప్పూడిలో తెలుగుదేశం-జనసేన్-బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'ప్రజాగళం'సభలో ఉత్సాహంగా ప్రసంగించారు.



## బిజెపిది కేవలం
# హడావుడీ మాత్రమే
## రాహుల్ గాంధీ

**టీ మీడియా, మార్చి 17,ముంబయి :**
బిజెపిది కేవలం హడావుడీ మాత్రమేనని, రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సవరణకు, కాంగ్రెస్ వక్రీకరణలు, అనవసరమన జోడింపులను సరి చేయాలంటే పార్లమెంటు ఉభయ సభల్లో తమ పార్టీకి మూడోవంతు మెజార్టీ అవసరమని బిజెపి ఎంపి అనంత్‌కుమార్ హెగ్డే ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ప్రియాంకగాంధీతో కలిసి ముంబయిలో 'న్యాయ్ సంకల్ప్ పాదయాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు.సత్యం, ప్రజల మద్దతు తమవైపే ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న యుద్ధం బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య మాత్రమే కాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందని అన్నారు. అధికారం మొత్తం ఒకే దగ్గర ఉండాలని ఆ పార్టీ కోరుకుంటోందని, అయితే అధికార వికేంద్రీకరణ జరగాలని, ప్రజల గొంతుకను వినిపించాలని తాము భావిస్తున్నామని అన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు జ్ఞానం ఉండదని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు భావిస్తున్నాయని, కానీ ఓ వ్యక్తి ఐఐటీ డిగ్రీ పొందినంత మాత్రాన అతడు రైతు కంటే ఎక్కువ తెలివైనవాడని కాదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.జనవరి 14న మణిపూర్ నుండి ప్రారంభించిన భారత్ జోడో న్యాయ్ యాత్రను శనివారం సాయంత్రం ముంబయిలోని డా. బి.ఆర్.అంబేద్కర్ సార్మక 'ఛైత్యభూమి' వద్ద ముగించిన సంగతి తెలిసిందే. డా.బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన అనంతరం రాజ్యాంగ ప్రవేశికను చదివారు.

# కంచెలు బద్దలు కొట్టి స్వేచ్ఛను కల్పించాం
## -మీట్ ది ప్రెస్‌లోసీఎం రేవంత్‌రెడ్డి



**టీ మీడియా, మార్చి 16, హైదరాబాద్ :** సామంతులలాగా అధికారం కొద్ది మంది అధికారుల చేతిలో పెట్టకుండా అధికారులందరికీ పాలనలో స్వేచ్ఛను కల్పించి పారదర్శకతను తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ధర్నాచౌక్ వద్దు అన్న వారిని కూడా ధర్నా చేసుకోనిచ్చిన ప్రభుత్వం మాదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్ మాట్లాడారు. నిజాంను తరిమికొట్టిన చరిత్ర ఉన్న తెలంగాణ మళ్లీ అలాంటి రాజరిక పోకడలు అవలంబించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పారన్నారు.
ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించామని, ముఖ్యమంత్రి సహా మంత్రులందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. ఉద్యమంలో మాట్లాడిన మాటలను మర్చిపోయి కేసీఆర్ తెలంగాణ సంస్కృతిని చెరిపే ప్రయత్నం చేశారన్నారు. మేం వచ్చిన తర్వాత జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చి తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేశామన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బస్సు తీసుకువచ్చి, ఆరోగ్య శ్రీ పరిమితి పెంచాం. గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్,. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చామన్నారు. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్(ఈఆర్సీ)లో కేసీఆర్ నాటిన గంజాయి మొక్క ఒకటి గృహజ్యోతి డబ్బులు ముందే డిస్కంలకు ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిందని, ఇచ్చిన వ్యక్తి ఇంటి పేరు కూడా తన్నీరని ఎద్దేవా చేశారు. ఈ తన్నీరుకు గతంలో రైతులకు ఉచిత విద్యుత్ డబ్బులు కేసీఆర్ ముందే ఇచ్చాడో లేదా తెల్వదా%'%% ఈ గంజాయి మొక్కలన్నింటిని సమూలంగా పీకేస్తాం' అని రేవంత్ హెచ్చరించారు.

**స్వేచ్ఛకు మించింది ఏదీ లేదు**

గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణలో ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని, స్వేచ్ఛకు మించింది ఏదీ లేదని నిరూపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువకుల ఆత్మబలిదానాలతో సమైక్య పాలన నుంచి విముక్తి పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ రాజరికపోకడలను మళ్లీ తీసుకువచ్చారు. తన వారసులే ఆధిపత్యం చెలాయించాలని కోరుకున్నారు. కేసీఆర్ నిజాం నకలునే మళ్లీ చూపించాడు. ప్రశ్నిస్తే అణచివేయాలనుకున్నాడు. తిరుగుబాలు చేసినవారందరినీ అణచివేశాడు. దీంతో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పరిపాలనను తీసుకువచ్చారని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

**కవిత అరెస్టుపై సైటర్లు**

కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమ్మగారు లేకపోతే..బతుకమ్మ ఆగదంటూ సెటైర్లు పేల్చారు. అమ్మగారు లేరు..బతుకమ్మ ఎవరు ఆడతారు అనుకోకండి%'%బంతి పూలతో..బతుకమ్మ ఉండేదని తెలిపారు. అమ్మగారూ ప్లాస్టిక్ పూలతో ఆడారు.వచ్చే బతుకమ్మలో..ప్లాస్టిక్ పూలు ఉండకపోవచ్చు అంటూ ఎద్దేవా చేశారు సీఎం రేవంత్. వారసత్వాన్ని తలపై రుద్దాలని చూసినప్పుడు తెలంగాణ సమాజం ఏకమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు అధికారం నుంచి దించారన్న ఆయన నిజాం నకలునే కేసీఆర్ చూపించారని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై కేసీఆర్‌కు నమ్మకం లేదని రేవంత్ రెడ్డి అన్నారు. ఏనాడు ప్రజల స్వేచ్ఛను కేసీఆర్ గౌరవించలేదని ఆరోపించారు.

## ఈఓ నారాయణ చార్యుల పై..
# సమగ్ర విచారణ జరపాలి

- జీళ్ల చెరువు రామాలయం నిర్మాణ జమ, ఖర్చులు బహిర్గతం చెయ్యాలి
- తీర్థాల జాతర ఆదాయం పై శ్వేతపత్రం విడుదల చేయాలి
- అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ )నెట్వర్క్ హెల్ప్ లైన్




**టీ మీడియా, మార్చి 17, ఖమ్మం బ్యూరో :** జిల్లా దేవాదాయ శాఖ లో కొంతమంది ఇంటి దొంగలు ప్రవేశించి అక్రమాలకు పాల్పడుతున్నారని అఖిలభారత బ్రాహ్మణ (సర్వీస్ )నెట్వర్క్ హెల్ప్ లైన్ చైర్మన్ శనగపాటి మురళీ కృష్ణ పేర్కొన్నారు. చర్యలకు గురి అయిన నారాయణచార్యులు బాధ్యతల్లో ఉన్న దేవాలయాలు ఆదాయం ఖర్చుల తో పాటు, ఆస్థులు పై సమగ్ర విచారణ జరిపి నివేదిక భాహిర్గతం చేయాలన్నారు. గత ప్రభుత్వ కాలం లో కొంతమంది అప్పటి అధికార పార్టీ నేత లకు అంట కాగటం మూలంగా కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామం లో రామాలయం నిర్మాణం మధ్యలో ఆగటం అన్నారు. ఆ దేవాలయం నిర్మాణం పేరుతో సుమారు కోటి రూపాయలు కు పైగా అనధికార వసూళ్లు జరిగినట్లు తెలుస్తోంది అన్నారు. రసీదు పుస్తకాలు, లెక్కల వివరాలు పై శ్వేత పత్రం విడుదల చెయ్యాలి అన్నారు. అదే రామాలయం భూమిల్లో అక్రమ మట్టి త్వవ్వకాలు దేవాదాయ శాఖ కనుసన్న ల్లో జరిగాయని అన్నారు. అక్కడి వెంకటేశ్వర స్వామి గుట్ట కూడా సర్వే చేయాలి, రాముడి చిన్న గుట్ట కబ్జాలు తొలగించాలని కోరారు. ముదిగొండ, నేలకొండ మండలాలు లోని దేవాలయం భూములు విషయము లో నారాయణచార్యాలు, ఇతర ఇంటి దొంగల పాత్ర పై విచారణ జరగాలి అన్నారు. ముత్తరం లో దేవాదాయ శాఖ గత ప్రభుత్వం కాలం లో వచ్చిన నిధులు పై కూడా వివరాలు వెల్లడి చెయ్యాలన్నారు. ఇటీవల జరిగిన ఖమ్మం రూరల్ మండలం తీర్థల జాతర ఆదాయం, ఖర్చులు వివరాలు ఎందుకు అధికారులు నోరు మేధపడం లేదన్నారు. ఖమ్మం కాలవడ్డు లోని దేవాదాయ శాఖ కు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లు కు భహిరంగ వేలం వెయ్యకుండా, కనీసం పత్రిక ప్రకటన ఇవ్వకుండా రాజకీయ నేత లు చెప్పిన వారికి కట్ట బేడుతున్నారన్నారు. ఖమ్మం రాఘవ మహల్ రోడ్ లో ఉన్న దేవాదాయ శాఖ కు చెందిన పర్స్‌ట్రస్ట్ భూమి కి కనీసం ఫెన్సింగ్ వేయక పోవడం భాదాకారం అన్నారు. తిరిగి కబ్జా కు అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఖమ్మం శ్రీనివాస నగర్ లో ఉన్న కోట్లు విలువ చేసే పీఠం విషయం లో స్పష్టత ఇవ్వకుండ గోప్యం పాటించడం అనుమానం కలిగిస్తోంది అన్నారు. అవసరం అయితే రిటైర్డ్ అయిన దేవాదాయ అధికారులు, ఉద్యోగులు పై కూడా విచారణ చేసి వివరాలు భాహిర్గతం చెయ్యాలి. దేవాదాయ శాఖ లో కొంతమంది నీతి, నిజాయితీ తో పని చేస్తుంటే మరికొంత మంది ఇంటి దొంగలు గా వ్యవహరిస్తున్నారు. పద్ధతి మార్చు కోవాలని కోరారు.

# 'మా అజెండా ప్రజా సంక్షేమం'
## టిడిపి అధినేత చంద్రబాబు



**టీ మీడియా, మార్చి 17, చిలకలూరిపేట:**
ఈ ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదేనని ఇందులో ఎవరికీ అనుమానం లేదని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం బప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు." ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు జట్టు కట్టాయి. రాబోయే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. మీరు మమ్మల్ని ఆశీర్వదించాలి. మా జెండాలు వేరే కావచ్చు. మా అజెండా ఒక్కటే. సంక్షేమం. అభివఅద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ. ప్రజల కోసం తపించే పవన్‌కల్యాణ్‌కు అభినందనలు. రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి. 2014 విభజన తర్వాత సవాళ్లు, సమస్యలు అధిగమించాం. ఎన్డీయేలో భాగస్వాములయ్యాం. అనేక కార్యక్రమాలు చేశాం. 11 జాతీయ విద్యా సంస్థలను ఇక్కడ నెలకొల్పాం. అమరావతిని నిర్మాణానికి పునాదులు వేశాం. అది పూర్తయి ఉంటే, దేశంలో నెం.1గా మారేది. మూడు ముక్కల మాటలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. పోలవరాన్ని గోదావరిలో కలిపారు. సహజ వనరులు దోచేశారు. జె బ్రాండ్‌తో కల్తీ లిక్కర్ తెచ్చి అనేకమంది ప్రజలను బలితీసుకున్నాడు. పెట్టుబడులు తరిమేశాడు. ఐదేళ్లలో రోడ్లు లేవు.. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధిలేదు. ప్రజల గుండెల్లో మనశ్శాంతి లేదు. బంగారు రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశాడు. గతంలో లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశాడు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేశాడు. జగన్ అధికార దాహానికి బాబారు బలయ్యాడు. ప్రభుత్వ భవనాలు తాకట్టులో ఉన్నాయి. మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ప్రజలు గెలవాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలి"అని అన్నారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.." 2014లో తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రారంభమైన పొత్తు.. ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా కొత్త రూపు తీసుకోబోతోంది. ముఖ్యమంత్రి జగన్ ఒక సారా వ్యాపారిగా మారారు. దేశమంతా డిజిటల్ ట్రాన్సక్షన్ చేస్తుంటే.. ఏపీలోని మద్యం షాపుల్లో మాత్రమే నగదు చలామణి చేసి దోచుకుంటున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతం ఉండగా.. ఈరోజు -3 శాతానికి దిగజారిపోయింది. డబ్బు అండ చూసుకుని ఏదైనా చేయగలనని జగన్ విర్రవీగుతున్నారు. ధర్మానిదే విజయం.. పొత్తుదే గెలుపు.. కూటమిదే పీఠం" అని పవన్ అన్నారు.

# బస్సు బోల్తా ... 40మంది గాయాలు

**టీ మీడియా, మార్చి 17,పల్నాడు:**
జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పుట్టు వెంట్రుకల మొక్కు తీర్చుకునేందుకు కోటప్పకొండకు వెళ్తున్న బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం అద్దంకి మండలం తిమ్మాయపాలెం వద్ద చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా తాళ్లూరు మండలం బొద్దికూరపాడు, దర్శి మండలం కొర్లమడుగు గ్రామాలకు చెందిన సుమారు 60 మంది కోటప్పకొండకు ఓ స్కూలు బస్సులో వెళ్తున్నారు. బస్సు కట్టర్ విరిగిపోవడంతో తిమ్మాయపాలెంలోని ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో రోడ్డుపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ప్రైవేటు వాహనాల్లో అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వారిని 108 వాహనాల్లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. బాధితులను ఒంగోలు తరలించేందుకు అద్దంకి సీఐ సి.కృష్ణయ్య, ఎస్సై నాగరాజు, పోలీసులు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# కేజ్రీవాల్‌పై మరో తప్పుడు కేసు : ఆప్ మంత్రి అతిషీ

**టీ మీడియా, మార్చి 17, న్యూఢిల్లీ :**

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై మరో తప్పుడు కేసు బనాయించారని ఆప్ మంత్రి అతిషీ మండిపడ్డారు. కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆదివారం తాజాగా సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సమన్లు ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించినవే అని మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఈ సమన్లు లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించినవి కావని మంత్రి అతిషీ స్పష్టం చేశారు. ఈ సమన్లపై ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడారు. మద్యంకేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయలేమని భావించిన కేంద్రం ఇప్పుడు మరో తప్పుడు కేసుతో కేజ్రీవాల్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని.. అందులో భాగంగానే తాజాగా సమన్లు జారీ చేసిందని దుయ్యబట్టారు. కేజ్రీవాల్‌కు శనివారం సాయంత్రం ఇడి నుండి మరోసారి సమన్లు అందాయని, ఢిల్లీ జల్ బోర్డ్‌కు సంబంధించిన కేసులో మార్చి 21న ఇడి కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ సమన్లలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కేసు గురించి ఎవరికీ తెలియదని, ఇదో తప్పుడు కేసని అతిషీ పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు ఇప్పటికే ఎనిమిదిసార్లు సమన్లు పంపారు. ఈ సమన్లకు ఆయన




స్పందిచకపోవడంతో ఢిల్లీ కోర్టులో ఇడి రెండు ఫిర్యాదులు నమోదు చేసింది. ఈ ఫిర్యాదులపై శనివారం విచారణ సందర్భంగా కేజ్రీవాల్ కోర్టు ముందు హాజరయ్యారు. చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. ఆ మరుసటి రోజే కేజ్రీవాల్‌కు ఇడి మరో కేసులో సమన్లు జారీ చేయడం గమనార్హం.

# ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకే పోలీసు కవాతు

- నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

**టీ మీడియా, మార్చి 17, మహానంది:**





ప్రజల్లో విశ్వాసం కల్పించడమే లక్ష్యంగా పోలీసు ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. ఆదివారం మహానంది మండలం తిమ్మాపురం, అబ్బీపురం, బుక్కాపురం గ్రామాల్లో బిఎస్ఎఫ్ సిబ్బంది, పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, డిఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల భద్రతకు భరోసా కల్పించి,శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా, శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అందరూ సహకరించాలని గ్రామస్తులను కోరారు. ఓటర్లను ప్రభావితం చేయడంతో పాటు, బెదిరించడం ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే,వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లోని ప్రజలు సోదర భావంతో ఉండాలని ఎన్నికల సందర్భంగా కక్షలకు పోవద్దని సూచించారు. ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను, కేంద్ర బలగాలు అండగా ఉంటాయన్నారు. ఈ కవాతులో మహానంది పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, బి .ఎస్. ఎఫ్ ఎస్ఐలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# సిఫారసు లేఖలు రద్దు : టీటీడీ కీలక నిర్ణయం

**టీ మీడియా, మార్చి 17, తిరుమల:**

దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. లోక్ సభ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీలకూ ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ప్రధాన పార్టీలన్నీ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. అయితే.. దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన ఎలక్షన్ కోడ్ ఎఫెక్ట్ తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనాలపై పడింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సిఫారసు లేఖలు రద్దు చేసింది. వాటి ద్వారా దర్శనాలు చేసే అవకాశం లేదని స్పష్టం చేసింది.అంతే కాకుండా సిఫారసు లేఖలపై కేటాయించే దర్శనం, వసతి కేటాయింపును తిరుమల తిరుపతి దేవస్థానం రద్దు చేసింది. ప్రొటోకాల్ వీఐపీలు స్వయంగా వస్తేనే దర్శనం, వసతి సౌకర్యాన్ని కల్పించనున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏ రకమైన వసతి, దర్శనాలకు కూడా సిఫారసు లేఖలు స్వీకరించబోమని టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తులు, వీఐపీలు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరారు.

# రోడ్డు పైన పశువుల సంచారం




- వాహనదారుల రాకపోకలకు ఆటంకం

**టీ మీడియా, మార్చి 17, మహానంది:**

మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని గాజులపల్లె నంద్యాల జాతీయ రహదారి వద్ద వివిధ గ్రామాల ప్రజలు, పట్టణ వాసులను, హడావిడిగా ఇళ్లకు వెళ్లే సమయంలో ప్రతిరోజు ఓ సమస్య వేధిస్తోంది. సరిగ్గా రోడ్డు మధ్యలో పశువులతిష్ట వేసి వచ్చి పోయే వాహనాలకు స్పీడు బ్రేకర్లుగా మారుతున్నాయి. వీటిని తప్పించుకోవాలంటే ప్రజలకు గగనం అవుతుంది. గాజులపల్లె నంద్యాల జాతీయ రహదారి వద్ద ఏకంగా ప్రధాన రోడ్డుపైనే గంటల తరబడి పశువులు తిష్ట వేస్తున్నాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. అలాగే వాహనాలు రాత్రిపూట కొద్దిగా వేగంగా వెళుతున్న సమయంలో పశువులు గుంపులు గుంపులుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో వాహనాలు తిరగబడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని, వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులు రోడ్లపైకి విచ్చలవిడిగా తిరుగుతూ వాహన చోదగులతో పాటు చిరు వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రాత్రి పూట దగ్గరికి వచ్చినంత వరకు పశువులు పడుకున్నది అర్థం కాని పరిస్థితి.

వాహనాలు రాత్రిపూట కొద్దిగా వేగంగా వెళుతున్న సమయంలో పశువులు గుంపులు గుంపులుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో, వాహనాలు తిరగబడి ప్రమాదాలు జరిగి, చనిపోయిన సంఘటనలు ఉన్నాయని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మీద తిరిగే పశువులను తమ యజమానులు స్పందించి, ఇప్పటికైనా వాటిని తీసుకుని వెళ్లే విధంగా, అధికారులు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.



# జగన్మోహిని అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చిన నారసింహుడు

**టీ మీడియా, మార్చి 17, యాదాద్రి భువనగిరి :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. 7వ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం జగన్మోహిని అలంకార సేవలో భక్తులకు నారసింహుడు దర్శనమిచ్చారు. రాత్రి అశ్వవాహన సేవ, ఎదుర్కోల్లు మహోత్సవం ఆలయ అధికారులు నిర్వహించనున్నారు.కాగా, ఆదివారం సెలవు దినం కావడంతో యాదగిరిగుట్ట నరసన్న దర్శనానికి భక్తుల రద్దీ పెరిగింది. ఉచిత దర్శనానికి 2 గంటల సమయం. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఒక గంట సమయం పడుతున్నది. కాగా, ఆలయ మహా ఉద్ఘాటన తర్వాత రెండోసారి బ్రహోత్సవాలు జరుగుతుండగా, ఈ నెల 21 వేడుకలు కొనసాగనున్నాయి.

# సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ ముస్తాఫా నియామకం

**టి మీడియా, మార్చి 17, హుజూర్ నగర్ :**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా దాల్ యంగ్ బి గ్రేడ్ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా హుజుర్నగర్ కు చెందిన షేక్ ముస్తాఫా నియమితులయ్యారు. ఈ మేరకు గాంధీ భవన్ లో స్టేట్ ప్రెసిడెంట్ టేల్ల శ్రవణ్ కుమార్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గణేష్ కాసర్ల ఆధ్వర్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలు మేరకు నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ.. ఎన్ఎస్యూఐ హుజూర్నగర్ అధ్యక్షులు గా పార్టీ కార్యక్రమాలలో ఎన్ఎస్యూఐ తరుపున కార్యక్రమాలు నిర్వహించుకుంటూ.. ఉత్తం గెలుపులో భాగమై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రేడ్ కు సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైనందుకు సంతోషకరమని, మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి కాంగ్రెస్ గెలుపులో బాగ స్వాములు కావాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులు నాకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.

## ఫ్లెక్సీలు తొలగింపు

**టి మీడియా, మార్చి 17, మేళ్ళ చెరువు:**



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆదివారం నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఆదివారం మేళ్ళ చెరువు మండల కేంద్రంలో గల మెయిన్ రోడ్ మీద ఉన్న ఫ్లెక్సీలను ఎమ్మార్వో, ఎంపిడిఓ, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో రోడ్డుకు ఇరువైపులా, మద్యలో ఉన్న ఫ్లెక్సీలను తీసివేసారు. ఆదివారం నుండి జూన్ 5 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి రాజకీయ పరమైన బోర్డింగ్ లు ఏర్పాటు చేయవద్దని, పార్టీ పరమైన గోడ పత్రికలు అంటించ వద్దని తెలియజేశారు.

## అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ తేదీ మార్పు

**టీ మీడియా, మార్చి 17, న్యూఢిల్లీ :**




అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌లో ఎన్నికల కమిషన్ (ఇసి) మార్పులు చేసింది. ఈ రెండు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు తేదీని జూన్ 4 నుండి జూన్ 2 వ తేదీకి మారుస్తున్నట్లు ఇసి ఆదివారం ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న చేపట్టనున్నట్లు శనివారం ఇసి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీల గడువు జూన్ 2తో ముగియనున్నందున కౌంటింగ్ తేదీని జూన్ 4కి బదులుగా జూన్ 2న చేపట్టనున్నట్లు ఇసి ఓ ప్రకటనలో తెలిపింది. అయితే పార్లమెంట్ నియోజకవర్గాల కౌంటింగ్‌లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలోనూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# పురస్కారాలు ప్రతిభకు వన్నె తెస్తాయి

- పలుస శంకర్ గౌడ్ సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



పురస్కారాలు ప్రతిభావంతుల ప్రతిభకు వన్నెతెస్తాయని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న వనపర్తికి చెందిన డా.గోకుల అనంతప్ప, డా.గాలిముడి రాములును ఆదివారం సాహితీ కళా వేదిక సభ్యులు ఘనంగా సత్కరించారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు వీరికి ఈ నెల 5వ తేదీన రవీంద్ర భారతిలో గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయుడిగా, గణితావధానిగా డా.అనంతప్ప వివిధ ప్రాంతాలలో తమ ప్రతిభను కనబరచి ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారని, సైకాలజిస్ట్ గా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా డా.రాములు విద్యా రంగానికి చేస్తున్న సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.కళా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఓంకార్ మాట్లాడుతూ ప్రతిఫలాపేక్ష లేకుండా నిరంతరం విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించేలా చేస్తున్న వీరి సేవలు అమూల్యమైనవని , అవార్డులు ప్రతి ఒక్కరిలో మరింత ఉత్సాహాన్నిస్తాయని తెలిపారు.నిర్వాహకులు వీరిని శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,ఎం. ఎ.సత్తార్, కె.గణేశ్ కుమార్ ,శ్రీనివాసులు,ఆర్ డి ఎస్ సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,ఖమర్ రహ్మాన్, బండారు శ్రీనివాస్, శ్యాం సుందర్ అడ్వకేట్,టి. రాం రెడ్డి, బాలకృష్ణ,గోపి, కుమార్,రాజు, చెన్నయ్య, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలకు పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**

ఆత్మకూరు మండల్ దేవరపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కురుమన్న కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మండల నాయకులు.. ఎండీ రహమతుల్లా, రైచూర్ పరమేష్, నల్గొండ శ్రీనివాస్, తులసిరాజ్ యాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, అజ్మ తుల్లా, గడ్డం శీను, గంగాధర్ , చిరంజీవి, సాయి రాఘవ, దేవరపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 17, సూర్యాపేట :**



కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు పంటలు ఎండిపోలేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని రామోజీ తండా, రామన్నగూడెం గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ఒక్క గంట కరెంట్ పోలేదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ వంద రోజుల పాలనలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# డోలాహకరణ వేడుకలో పాల్గొన్న డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

- ఏఐపిసి కోఆర్డినేటర్

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**




పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పి. ఎల్లారెడ్డి కుమారుడు సునీల్ రెడ్డి కూతురి డోలాహరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్,వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, రాంపురం సహదేవుడు, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, జనంపేట మహేశ్వర్ రెడ్డి, పాల్లెం జగదీశ్వర్ రెడ్డి, గోపాల్పేట ప్రధాన కార్యదర్శి జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏఐపిసి జిల్లా కోఆర్డినేటర్ వంశీ, పాతపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంజనుడికి ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు

- యువ ఇంజనీర్

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



శ్రీరంగపూర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబానికి చెందిన ఈరపాగ.నాగరాజు, నాగమ్మ కు ఏకైక కుమారుడు నాగరాజు తండ్రి పేరు మీద ఉన్న ఎకరా సాగుభూమి వారికి జీవనాధారం. ఈ ఏకరా పొలములో 5.00గంటల భూమి సర్వే నం.39/%ఆ%/1. గ్రామానికి చెందిన రాఘవ రెడ్డి పేరు మీద ఉన్నది.భూమిని మార్చుకోవడానికి అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. చివరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కలసి తమ దీనస్థితి వివరించగా స్పందించిన నిరంజన్ రెడ్డి తన సొంత డబ్బు 70 వేలు ఇచ్చి అట్టి 5.00గంటల భూమి ఖరీదు చేసి దళిత కుటుంబానికి అందించడం జరిగింది. ఈ భూమి ధరణి యందు తమ పేరిట చేసుకున్న యువకుడు నాగేశ్వర రావు తన తండ్రితో కలసి వచ్చి నిరంజన్ రెడ్డి కి పాదాభివందనం చేసి తన కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ సొంత అన్నతమ్ములు కూడా సహాయం చేయని ఈ రోజులలో మమ్మలని ఆదుకొన్న నిరంజన్ రెడ్డి కి జీవితాంతం ఋణపడి ఉంటామని అన్నారు. ఈ సన్నివేశం చూసిన వారందరికీ చూసి కన్నీళ్లు చెమ్మగిల్లాయి.నిరంజన్ రెడ్డితో పాటు జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, సూర్య వంశం గిరి, జోహేబ్, చిట్యాల రాము, మండ్ల.కురుమూర్తి ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, మార్చి 17, జిన్నారం :**



జిన్నారం మండలం కిష్టాయిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ జాతర 14వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లిశ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ లి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధా గారిని ఘనంగా సన్మానించారు.

# గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- కారోబార్ బిల్ కలెక్టర్‌ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దాసరి

**టీ మీడియా, మార్చి 17, ముదిగొండ**



గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కారోబార్ బిల్ కలెక్టర్ లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు ప్రభుత్వం డిమాండ్ చేశారు.మండలపరిధిలో చిరుమర్రి రైతు వేదికలో గ్రామపంచాయతీ కారోబార్,బిల్ కలెక్టర్ ల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవో నెంబర్ 51 ను తొలగించి,జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం కారోబార్, బిల్ కలెక్టర్‌ల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

## నూతన మండల కమిటీ ఎన్నిక

ముదిగొండ మండల కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం మండల నూతన అధ్యక్షులుగా పల్లపాటి శ్రీకాంత్(చిరుమర్రి), ప్రధాన కార్యదర్శిగా బంక నాగరాజు (వెంకటాపురం), ఉపాధ్యక్షులుగా నెల్లూరి ప్రదీప్ కుమార్ (అమ్మపేట), కోశాధికారిగా జిల్లా నాగరాజు (ముత్తారం),గౌరవ అధ్యక్షులుగా జాల రామయ్య(కమలాపురం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కారోబార్, బిల్ కలెక్టర్‌ల సంఘం మండల అధ్యక్షుకార్యదర్శి ఎన్నికైన పల్లపాటి శ్రీకాంత్,బంక నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పని చేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని,బిల్ కలెక్టర్ లను,పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం 16 వార్డు కు చెందిన ఖలీల్ వనపర్తి పట్టణ శివారు లోని విద్యుత్ ఉపకేంద్రాల్లో ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు చేసే విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో లైన్మెన్ అనిల్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఒక రైతు ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని బాగు చేయాలని ఖలీల్ ను తీసుకువెళ్లాడు. ట్రాన్స్ఫార్మర్ బాగు చేయడానికి వెళ్లిన ఖలీల్ కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతదేహం జిల్లా ఆస్పత్రికి చేరుకున్నదని తెలుసుకొని వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఖలీల్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అందజేయాల్సిన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు సూచించారు. మృతుడి కుటుంబానికి తను ఎల్లవేళల అండగా ఉంటారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ పరామర్శలో వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామంలో మాజీ మంత్రి ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ మెడికల్ జిల్లెల ఆదిత్య రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ఇఫ్తార్ ఇందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి ముస్లిం పెద్దలు కమర్, తాడిపర్తి ఎండి నిజాముద్దీన్, శేర్పదిన్, తాడిపర్తి కాంగ్రెస్ కార్యకర్తలు, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు మెంబర్ ఎలీషా, కాంగ్రెస్ యువ నాయకులు, మండల కాంగ్రెస్ గోపాల్పేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంకి వెంకటేష్, మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు దేవరాజు, గోపాల్పేట మండలం టౌన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, గొల్ల పుల్లయ్య, కాశీనాథ్ మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

## మేఘ రెడ్డి గెలవాలని మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణలోని రాయిగడ్డ టీం ఆధ్వర్యంలో మేఘారెడ్డి ఎమ్మెల్యే గెలిస్తే అమ్మవారి మొక్కు నాటు కోళ్ల తో ముక్కు తీర్చుకుంటామని అప్పుడు రాయిగడ్డ నాయకుల అనుకున్నారు. మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, సహకారంతో జేరిపోతుల మైసమ్మ ఆదివారం అమ్మవారు మొక్కను, రాయిగడ్డ వనపర్తి పట్టణ ప్రజలు సుఖశాంతాలతో ఉండాలని అమ్మవారిని ఆశీస్సులు ప్రజలందలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఆవుల శీను,వంశ మౌని మోహన్, మోహన్ రాజ్ కిరణ్,ఆర్ టి కిరణ్ ,ఏటీఎం మహేందర్, భాస్కర్, తిరుపతి జెటి నరేష్, శ్రీనివాసులు, బీచుపల్లి, సతీష్ ,శివరాం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైసర్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా జనక్ ప్రసాద్

**టీ మీడియా, మార్చి 17, రామకృష్ణాపూర్ :**



తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైసర్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన జనక్ ప్రసాద్ ను ఆదివారం ఆర్కె 5 గని ఐఎన్ టియుసి తరఫున మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుల రాజన్న బోర్డు చైర్మన్ గా ఎన్నికైన జనరల్ సెక్రెటరీకి శుభాకాంక్షలు తెలుపుతూ పూల గుచ్చం ఇచ్చి ,శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న త్రాగునీరు, స్పందించని అధికారులు

**టీ మీడియా, మార్చి 17, మహానంది:**



మహానంది గ్రామం దేవస్థానం కాలనీలో గత కొన్ని రోజుల క్రితం త్రాగునీరు పైపులైను పగిలి వృధాగా నీరు పోతున్న అధికారులు స్పందించలేదని గ్రామస్తులు తెలిపారు. అసలే ఎండాకాలం ఇలా పైపు పగిలి త్రాగునీరు వృధాగా పోతుంటే అధికారులు, సచివాల సిబ్బంది పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

## బీజేపీలో చేరిన టీబిజికేఎస్ నాయకులు

**టీ మీడియా, మార్చి 17, రామకృష్ణాపూర్ :**



మంచిర్యాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సమక్షంలో శ్రీరాంపూర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ నుండి టీబిజికేఎస్ నాయకులు చాట్ల అశోక్,కట్ట ఈశ్వర్ చారి, జీడి ప్రభాకర్,కుమార స్వామి పలువురు యువకులు బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది. బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కల రమేష్, వేముల అశోక్, సుంకరి రాజేందర్, వైద్య శ్రీనివాస్ ,ఠాకూర్ ధన్సింగ్, బంగారు వేణుగోపాల్, కళ్యాణపు రమేష్ ,మాసు సత్యనారాయణ, బంగారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండ పోచమ్మ అమ్మ వార్ల 24వ వార్షిక కళ్యాణ మహోత్సవం

- దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

**టి మీడియా, మార్చి 17 పటాన్ చెరు :**



మండలం భానూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు శ్రీశ్రీశ్రీ కొండ పోచమ్మ అమ్మ వార్ల 24వ కళ్యాణ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధా గారిని ఘనంగా సన్మానించారు.

## మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలి నియమకం

- అశ్విని రాధమ్మను నియమించిన జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా అశ్విని రాధమ్మకు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ. పెద్దమందడి గ్రామానికి చెందిన అశ్విని రాధమ్మ భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా ప్రారంభించి రెండు పర్యాయాలుగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ నేడు జిల్లా అధ్యక్షురాలుగా బాధ్యతలు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశ్విని రాధమ్మ మాట్లాడుతూ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా నన్ను ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, బి.శ్రీశైలం , జ్యోతి రమణ కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ విస్తరణకై నిరంతరం శ్రమించి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహ కోశాధికారి జ్యోతి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్' జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, బండారు కుమారస్వామి, ఏ సీతారాములు, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి భాసెట్టి శీను, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్ , మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, జిల్లా కార్యదర్శులు చిత్తారి ప్రభాకర్, ముప్పూరు చెన్నయ్య, బోయెల్ల రామ్మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సుగురు లక్ష్మి, కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థిని వెతుక్కోవడంలోనే అధికార పార్టీ..?

- ఫైనల్ చేయడంలో తర్జనభర్జనలు
- ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్

**టీ మీడియా, మార్చి 17, ఆదిలాబాద్ :**



పార్లమెంట్ ఎన్నికల నగరా మోగింది. ప్రత్యర్థి పార్టీలు తమ గెలుపు గుర్రాలను ప్రకటించి, ఎన్నికల సమర శంఖరావాన్ని మోగించి కదనరంగంలోకి దూకాయి. అక్కడ అధికార పార్టీ మాత్రం ఇంకా అభ్యర్థిని వెతుక్కోవడంలోనే మల్లగుల్లాలు పడుతోంది. పార్టీలో బలమైన అభ్యర్థులున్నా.. అంతే బలమైన క్యాడర్ ఉన్నా.. ఎన్నికల ఖర్చుకు కూడా భరించ కలిగే నాయకులున్నా.. అధికార హస్తం పార్టీ మాత్రం అభ్యర్థి ని ఫైనల్ చేయడంలో ఇంకా తర్జనభర్జనలు పడుతూనే ఉంది.ఓ వైపు ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపి బలం, బలగాన్ని పెంచుకుంటూనే మరింత బలమైన నేతను బరిలోకి దింపాలని చూస్తోంది కాంగ్రెస్. ప్రతిపక్ష పార్టీలు పాత నేతలకే పట్టం కట్టగా, అందుకు భిన్నంగా కొత్త నేతకే అవకాశం ఇవ్వాలని ఆలోచిస్తోంది హస్తం పార్టీ. ఇంతకీ ఆ పార్లమెంట్ పరిధిలో అంతగా లెక్కలేసుకోవాల్సిన అవసరమేంటి..? కొత్త నేతకు పట్టం కడితే హస్తానికి ఆ పార్లమెంట్ పరిధిలో కలిసొచ్చేదెంత..? ఆపరేషన్ ఆకర్ష్ ఫలితమిచ్చేదెంత..? ఇంతలా హస్తం పార్టీలో తెగ చర్చ మొదలైంది.అడవుల జిల్లా ఆదిలాబాద్. ఆదివాసీల ఖిల్లా. 16,44,715 మంది ఓటర్లున్న ఈ లోక్‌సభ నియోజకవర్గంలో గెలిచి నిలవాలంటే గిరిజన నాయకుడినే అభ్యర్థిగా బరిలోకి నిలపాలన్న ఎన్నికల సిద్ధాంతం కొనసాగుతున్న నియోజక వర్గం. ఇప్పటికే బీజేపీ , బీఆర్ఎస్ లు ఆ లెక్కను పక్కాగా అమలు చేస్తూ, తమ గెలుపు గుర్రాలుగా ఆదివాసీ అభ్యర్థులనే ఫైనల్ చేశారు. బీఆర్ఎస్ నుండి ఊహించినట్టుగానే మాజీ ఎమ్మెల్యే గోండు సామాజిక వర్గ నేత ఆత్రం సక్కును అభ్యర్థిగా ప్రకటించగా, బీజేపీ మాత్రం అనుహ్యంగా సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని, బీఆర్ఎస్ నుండి వలస వచ్చిన గోండు సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ గోడం నగేష్ కు టికెట్‌ను ఖరారు చేసింది. దీంతో రెండు ప్రతిపక్ష పార్టీలు పాతనేతలైన.. ఒకే సామాజిక వర్గానికి చెందిన బలమైన ఆదివాసీ అభ్యర్థులకే జై కొట్టడంతో అధికార పార్టీ హస్తం డైలామాలో పడింది. తమ పార్టీ నుండి కూడా ఆదివాసీ నేతనే బరిలోకి దింపాలా.. లేదా భిన్నంగా వ్యవహరించి.. గతంలోలా లంబాడా సామాజిక వర్గ నేతను గెలుపు గుర్రంగా బరిలోకి దింపాల అన్న తర్జనభర్జనలో పడింది కాంగ్రెస్ పార్టీఇంతలోనే ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికల సమర శంఖరావాన్ని పూరించి ఎన్నికల కదన రంగంలోకి దూకాలంటే అభ్యర్థిని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని ఫిక్స్ అయింది హస్తం పార్టీ. అసలే సిట్టింగ్ స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకూడదని కమలం పార్టీ వ్యూహ ప్రతివ్యూహాలు అమలు చేస్తుండటంతో వాటిని పటాపంచలు చేసేలా సరికొత్త వ్యూహంతో తెర మీదకు రావాలని కాంగ్రెస్ భావిస్తోందట. అభ్యర్థి ప్రకటనతోనే కమలం పార్టీకి ఆదిలాబాద్‌లో ఆదిలోనే షాక్ ఇవ్వాలని బావిస్తోందంట అదికార పార్టీ కాంగ్రెస్.బీజేపీ, బీఆర్ఎస్ బాటలో కాకుండా కొత్త అభ్యర్థిని తెర మీదకు తీసుకురావాలని బావిస్తోందట కాంగ్రెస్. ఇందులో భాగంగానే అనూహ్యంగా బీజేపీ టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేసిన రిమ్స్ వైద్యురాలు ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ సుమలతను హస్తం అధిష్టానం సంప్రదించినట్లు టాక్. పార్టీలోకి వస్తే అభ్యర్థిగా అవకాశం ఇస్తామని, ఓసారి ఆలోచించుకోవాలని రేవంత్ టీం నేరుగా ఆమెను సంప్రదించినట్లు సమాచారం. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబ కావడం, సుమలత తాతా కాశీనాథ్ బోథ్ ఎమ్మెల్యేగా పని చేయడంతో పాటు.. భర్త శ్యామ్ ప్రసాద్ సైతం వైద్యుడిగా మంచి పేరుండటంతో.. ఈ సమీకరణలు తమకు కలిసి వస్తాయని హస్తం పార్టీ భావిస్తోందటదీంతో నిన్న మొన్నటి వరకు టికెట్ మాదే అనుకున్న కీలక హస్తం నేతలు ఒక్కసారిగా ఆందోళనలో పడినట్టు సమాచారం. కమలం, కారు పార్టీలు ఆదివాసీలకు పట్టం కట్టడంతో తమ హస్తం పార్టీ బంజారాలకే అవకాశం కల్పిస్తుందని భారీ ఆశలతో ఉన్న మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ వర్గాన్ని ఈ సమాచారం షాక్ కు గురి చేసిందట. మరోవైపు ఆదివాసీగా తనకే అవకాశం దక్కుతుందని, అదిష్టానం మాటిచ్చిందని ధీమాతో ఉన్న ఆదివాసీ మహిళ నేత ఆత్రం సుగుణ వర్గం కూడా డైలామాలో పడిందట. అయితే ఇళ్లు అలకగానే పండుగ అయినట్టు కాదని, సీటు ఖరారు గెలుపు గుర్రానిదినేనని, బలం, బలగం ఉన్న అభ్యర్థినే బరిలోకి దింపుతామని, మీరంతా ఆందోళన చెందవద్దని ఆశవాహులకు అదిష్టానం నచ్చ చెప్పినట్టు తెలుస్తోంది.మొత్తానికి అదికార పార్టీకి ఆదిలాబాద్ సీటు ఖరారు అంత ఆశామాషీ కాకపోవడంతో అన్ని లెక్కలు వేసుకుని మళ్లీ పాత పద్దతిలోకే వస్తారో లేక.. అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్నే పార్లమెంట్ ఎన్నికల్లోను అమలు చేసి అందరి అంచనాలను తలకిందులు చేసేలా కొత్త నిర్ణయంతో తెర మీదకి వస్తారో చూడాలి. ప్రత్యర్థి పార్టీలకు భిన్నంగా ఆదిలాబాద్ పార్లమెంట్ బరిలో నిలవాలంటే మాత్రం హస్తం పార్టీ కొత్త అభ్యర్థిని తెర మీదకు తీసుకురాక తప్పదు..! అందరి ఆశీస్సులు దక్కాలంటే ఆదివాసీకే పట్టం కట్టక తప్పదు. చూడాలి మరీ చేతి హస్త వాసీ ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్‌లో ఎలా ఉండనుందో.



## ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

- చిన్ననాటి మిత్రుని ఆనంద భాష్పాల అక్షరమాల

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**

ప్రియ మిత్రుడు అతీఖ్ అహ్మద్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలమాకుల, శంషాబాద్ తేదీ 31 మార్చి 2024 నాడు పదవీ విరమణ పొందుచున్నారు. అలంపూర్ మండలంలోని, ఉండవల్లి హై స్కూల్ లో కలిసి చదువుకున్నప్పటి నుండి చంద్రశేఖర్ తో నేటికీ మిత్రత్వం ఉంది.చంద్రశేఖర్, నెహ్రూ యువ కేంద్రంలో కోఆర్డినేటర్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. మిత్రుని గురించి వారు మాట్లాడుతూ.. భక్తి ప్రపత్తులతో, ప్రేమానురాగాలతో అత్యంత వైభవంగా, పూల వర్షం కురిపిస్తూ, పాదాభివందనం చేస్తూ, పాల్మాకుల పిల్లలు, మామయ్య ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్ కు చేసిన ఘన సన్మానం అమోఘం, అద్భుతం.సోమవారం నుండి పరీక్షలు కాబట్టి 15 మార్చి 2024 న వారికీ పదవి విరమణ సన్మాన కార్యక్రమమును విద్యార్థులు, పాఠశాల వీడ్కోలు సమావేశం సందర్భంగా నిర్వహించారు. విద్యాశాఖలో అనేక రకాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన హెడ్ మాస్టర్ అతీఖ్ ని పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికి పాదాభి వందనాల చేసి, ఆశీర్వాదం తీసుకున్నారు. అది చూసి నేను పరవశించి పోయాను. విద్యార్థుల గురు భక్తిని చూసి, ఆనంద భాష్పాలు రాలాయి. అంటే వారి యొక్క కృషి , స్కూల్ కు చేసిన సేవలు మరువలేనివి.వారు నాకు మంచి మిత్రుడే కాకుండా చిన్నప్పటి క్లాస్ మేట్ కూడా. వారు ఇంతవరకు ఏ స్కూల్ పని చేశారో ఆ స్కూల్ కు మంచి పేరుప్రఖ్యాతలు, అవార్డ్స్ తెచ్చిపెట్టారు. విద్యార్థులకు, వారు వారి కుమారుడు, స్వంత డబ్బులతో ఉచితంగా నోట్ బుక్స్, దుస్తులు, పరీక్షా ప్యాడ్స్, అనేక రకాల బహుమతులు ఇచ్చి, చదువు పట్ల శ్రద్ధ కలిగించారు. పదవ తరగతిలో 100% ఫలితాలతో మంచి పేరు సంపాదించారు. విద్యార్థులకు రకరకాల పోటీలు నిర్వహించి సొంతంగా బహుమతులు తెచ్చిచ్చేవారు . గ్రామస్తులతో మంచిగా, స్నేహంగా ఉండి చందాలు వసూలు చేసి స్కూల్ అభివృద్ధికి ఖర్చు పెట్టేవారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్, ఉత్తమ హెడ్ మాస్టర్, ఉత్తమ ఉద్యోగి, అవార్డులు అందుకున్నారు. అతీఖ్ అహ్మద్, ముస్లిం అయినప్పటికీ, వినాయక చవితి కి మట్టి విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి, జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. అంతే గాక పర్యావరణ పరిరక్షణకు, జాతీయ సమైక్యతకు కృషి చేసేవారు. వారు ఎన్నో సార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డు లు, అభినందన సర్టిఫికెట్స్ అందుకున్నారు.తన వృత్తి ధర్మాన్ని సక్రమంగా, నిబద్ధత తో నిర్వర్తిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉపాధ్యాయులకు/ఉద్యోగులకు అవసరమైన సర్వీస్ రిజిస్టర్ లు వ్రాయడం, బిల్లులు తయారు చేయడం, పెన్షన్ పేపర్స్ నింపడం, అకౌంటెంట్ జనరల్ ఆఫీసు కు వెళ్లి పెన్షన్ మంజూరు కు ప్రయత్నించడం, ఫ్యామిలీ పెన్షనర్ లకు సహాయం చేయడం, కారుణ్య నియామకాల ప్రతిపాదనలు సిద్ధం చేయడం లాంటి సేవా పనులను ప్రవృత్తి గా మలచుకొని, వేల మందికి సహాయం చేసిన నిత్య కృషీ వలుడు. సర్వీస్ మేటర్స్ లో దిట్ట. విద్యా రంగ సమస్యలు పరిష్కారించడం లో ఆరితేరిన చేయి వారిది.అతీఖ్ అహ్మద్ నాకు మిత్రుడు కావడం నాకు ఎంతో గర్వంగా ఉంది .(వారి తండ్రి గారు ముహమ్మద్ రఫీక్ సార్ ఉండవల్లి లో మాకు గురువు కూడా) అన్నారు. మిత్రుడు అతీఖ్ సార్, తండ్రి కి తగ్గ తనయుడుగా కీర్తి ప్రతిష్టలను సంపాదించాడు. పదవి విరమణ తర్వాత వారికీ, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటూ, వారి మేలు కోరే మిత్రుడు వి.చంద్ర శేఖర్, రిటైర్డ్ కోఆర్డినేటర్, నెహ్రూ యువక్ కేంద్రం హైదరాబాద్.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సమావేశం

- యూనియన్ అధ్యక్షులు ఆర్ బాలరాజు

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని జంగిడిపూరం యాదవ కమ్యూనిటీ భవనంలో డబ్ల్యూజెఐ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ వనపర్తి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా వనపర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కానమోని అంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యల పట్ల పరిష్కారానికై ప్రతినిత్యం పనిచేస్తానని వర్కింగ్ జర్నలిస్ట్ గా ఉన్న ప్రతి ఒక్కరికి సమన్వయం జరిగేలా చూస్తానని వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డబ్ల్యూజెఐ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్. బాలరాజు, ప్రధాన కార్యదర్శి కే. నాగేష్ సహయ కార్యదర్శులు ఆర్, మురళిమోహన్ కే. దామోదర్, ఎం.గోపాల్, జె. వినోద్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పద్మశాలి సంఘం

**టీ మీడియా, మార్చి 17, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ఆదివారం రాజీవ్ చౌక్ సెంటర్లో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాబినెట్ మంత్రులు తీసుకున్న నిర్ణయం మేరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయం అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్పొరేషన్ ద్వారా అట్టడుగున ఉన్నటువంటి సమస్త పద్మశాలి కుల బాంధవులు కూడా బాగుపడతారని మేము ఆశిస్తూ వారి యొక్క కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా జనాభా ప్రాతిపదిక ఈ కార్పొరేషన్ కు తగిన నిధులు,వనరులను సమకూర్చాలని ఒక 2000 ప్యాకేజీని కేటాయించాలని కోరుతున్నాము. ఈ యొక్క కార్పొరేషన్ ను బలోపేతం చేయడానికి తగిన నియమ నిబంధనలు ఏర్పాటు చేస్తూ ప్రతి పేదవారికి అందే విధంగా మరిన్ని నిధులను కేటాయించాలని మరోసారి కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశం,అక్కపెల్లి సమ్మయ్య,ఆడేపు లక్ష్మణ్ బూర సారంగపాణి, వేముల హరిప్రసాద్, మెరుగు శంకర్, గాజంగి సంతోష్, పరికిపండ్ల భరత్, పురుషోత్తం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రామచందర్ కు ఘన సన్మానం

**టీ మీడియా మార్చి 17, గోదావరిఖని :** రామగుండం ప్రాంతానికి చెందిన దళిత ముద్దుబిడ్డ... సామాజిక వర్గానికి చెందిన గొప్ప ఆశయ వ్యక్తి వడ్డేపల్లి రామచందర్ కి ఆదివారం ఘన సన్మానం చేశారు. భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ బీస్సీ కమిషనర్ నెంబర్ గా నియమితులైన రామచందర్ ను శాలువా కప్పి సన్మానించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎస్సీ, ఎస్టీ వర్గానికి నేనున్నానంటూ అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పెద్దపల్లి పార్లమెంటు లో కాషాయ జెండా ఎగురేంచే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు దబ్బేడా కమలేకర్, బిజెపి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి నరసయ్య, జనగామ సాగర్, సందీప్ కుమార్, రమేష్, నర్సింగ్, మేకల సదానందం, రాములయ్య, ఎగునూరి సాగర్, అంబటి సతీష్ పాల్గొన్నారు.



## అనుమతి లేని రాజకీయ ప్రకటలను వెంటనే తొలగించండి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్

**టీ మీడియా, మార్చి 17, అమరావతి** :ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్లను, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఇంకా విధుల్లో చేరని ఎన్నికల అధికారులపై తక్షతమే క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు.




## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్ వితరణ

- బిఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 17 మంది 10వ తరగతి పిల్లలకు బిఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్, వార్డెన్ పద్మజ ఆధ్వర్యంలో ఫ్యాడ్ లు, పెన్నులను ఆదివారం పంపిణీ చేశారు. విద్యార్థులు పదిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని వజ్రాల రమేష్ అన్నారు. వారు మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదల ముఖ్యం ప్రయత్నమే విజయానికి తొలిమెట్టు పరీక్షల్లో విజయం సాధించి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోవటమే కాకుండా తోటి చిన్నారులకు ఆదర్శంగా నిలవాలని వజ్రాల రమేష్ కోరారు.



## కలబురగి సహా 20 సీట్లలో కాంగ్రెస్‌దే గెలుపు

-ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

**టీ మీడియా, మార్చి 17,బెంగళూరు:** మల్లికార్జున్ ఖర్గే సొంత జిల్లా కులబురగి నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. మల్లికార్జున్ ఖర్గేను చూసి మోదీ భయపడుతున్నారని, అందుకే కలబురగి నుంచి ప్రచారం ప్రారంభించారని అన్నారు. కలబురగితో సహా రాష్ట్రంలో 20 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కలబురగి నుంచి మోదీ శనివారంనాడు కర్ణాటకలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. శివమొగ్గలో ఆయన తదుపరి ప్రచారం ఉండనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 28 లోక్‌సభ స్థానాలకు గాను బీజేపీ 25 దక్కించుకుంది. కాంగ్రెస్ ఒక సీటు గెలుచుకోగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన సుమలతా అంబరీష్ బీజేపీ మద్దతుతో గెలుపొందారు. హసన్ సీటును జేడీయూ దక్కించుకుంది. అయితే, ఈసారి ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేతో జేడీయూ పొత్తు పెట్టుకుంది.



## మహానందీశ్వరుని సేవలో ప్రముఖులు పూజలు

**టీ మీడియా, మార్చి 17, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దేవాదాయ శాఖ మాజీ కమిషనర్ సుందర్ కుమార్ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో, కర్నూలు జిల్లా అడిషనల్ జడ్జి శ్రీనివాస కుమార్ కుటుంబ సభ్యులతో ఆదివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వీరిని శేష వస్త్రాలతో ఆలయ ఏఈఓ వెంకటేశ్వర్లు సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు




**టీ మీడియా, మార్చి 17, ఢిల్లీ:** లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయిన విషయం తెలిసిందే. ఆమెను ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, కవిత భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు ఆదివారం కలిశారు. కవిత యోగ క్షేమాలు తెలుసుకుని న్యాయపోరాటంపై చేద్దామని కవితకు ధైర్యం చెప్పారు. కాగా.. కవితకు ఈ కేసులో కాస్త రిలీఫ్ దక్కింది.! వారం రోజుల పాటు కవితను ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. శనివారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సుదీర్ఘంగా జరిగిన వాదనల అనంతరం.. ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతి ఇచ్చింది. అయితే.. కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతివ్వాలని కోర్టును కోరగా సానుకూలంగా స్పందించింది. 'ప్రతిరోజూ కుటుంబ సభ్యులు, న్యాయవాదులు కవితను కలవొచ్చు. ఇంటి నుంచి భోజనం తెప్పించుకోవచ్చు' అని కోర్టు తెలిపింది.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ మహానంది మండలం కమిటీ నియామకం

**టీ మీడియా, మార్చి 17, మహానంది:**




ఏబీడబ్ల్యూజేఎఫ్ మహానంది మండలం కమిటీని ఆదివారం నాడు నంద్యాలలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, కో కన్వీనర్ శివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మౌలాలి లు మహానంది మండల అధ్యక్షులుగా బత్తిని కృష్ణమూర్తి బాబు (సిటీ కేబుల్ రిపోర్టర్), ఉపాధ్యక్షులుగా భూమా మహేష్ బాబు( ప్రజాశక్తి రిపోర్టర్), ట్రెజరీగా సయ్యద్ మహమ్మద్ రఫీ (టీ మీడియా రిపోర్టర్) లను సభ్యులుగా వెంకటశివుడు, శీను, నాగరాజు, నరసింహ, చంద్ర లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, ప్రజాశక్తి డెస్క్ ఇంచార్జ్ చంద్రయ్య, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఏ. జగన్మోహన్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

### కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, మార్చి 17, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ గద్దె రాగడిలో శనివారం బిఆర్ఎస్ నాయకులు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనవసరమైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమవేశం ఏర్పాటు చేసి ఆ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరిక జారీ చేశారు.ఈ సమావేశంలో పుళ్లురి సుధాకర్,పాలిగిరి కనకరాజు లు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ పై అనవసరమైన లేని పోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మతిస్థిమితం లేని ప్యాకేజీ లీడర్లు కూడా ఎమ్మెల్యేను విమర్శించడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ నాయకులకు చురకలు అంటించారు. మరోసారి అనవసరంగా విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదని తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల్లో చేసింది శూన్యమని ఈ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తూ, ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తుంటే, ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి దూరం అవుతున్నారని పిచ్చెక్కి మతిస్థిమితం కోల్పోయి స్థానిక ఎమ్మెల్యే వివేక్ పై అనుచిత వాఖ్యలు చేస్తున్నారని,మరోసారి ఇలా ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరపల్లి రాజయ్య,పుళ్ళురి కళ్యాణ్, రామకృష్ణా,అఫ్జల్ లాడెన్,మల్లేష్, వీరాస్వామి,మహిళ నాయకురాల్లు శారద,సునీత,కమల,దీప,రాజేశ్వరి , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**




డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించి మంచి గుర్తింపు పొందారు. ఆయన పేరు వనపర్తి నియోజకవర్గంలో స్థిరస్థాయిగా ఉండే విధంగా ప్రతి వేసవికాలం అతని పేరు మీదుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగానే మాధవరెడ్డి స్మారకార్థం వనపర్తి రాజీవ్ చౌక్ లో రిలయన్స్ స్మార్ట్ పక్కల చలివేంద్రాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి కుమారుడు కాంగ్రెస్ యువ నాయకుడు ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కదిరే రాములు, మాజీ పట్టణ అధ్యక్షుడు లాయర్ కిరణ్ , మత్స్యకార కమిటీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, జిల్లా సేవాదళ్ జిల్లామైనార్టీ అధ్యక్షుడు పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, జిల్లా మత్స్యకార ఉపాధ్యక్షుడు నరేందర్, కమ్మర్ మియా, మేటేంపల్లి రాములుపాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కి మరో ఎంపీ రాజీనామా..


### కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ లేఖ

**టీ మీడియా, మార్చి 16, హైదరాబాద్ :**



చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి ఆదివారం ఉదయమే ఆ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. కొద్దిసేపట్లోనే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. రంజిత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సమాచారం. తొలుత కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థిగా పట్నం మహేందర్ రెడ్డి సతీమణి సునీతారెడ్డి పోటీచేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. ప్రస్తుతం రంజిత్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటంతో ఆయన చెవెళ్ల నుంచి పోటీచేస్తారని, సునీత రెడ్డికి మల్కాజ్ గిరి నియోజకవర్గం టికెట్ ఇస్తారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ విషయం క్లారిటీ రావాల్సి ఉంది.

## జనక్ ప్రసాద్ కు ఘన సన్మానం



**టి.మీడియా, మార్చి 17, గోదావరిఖని :** జనక్ ప్రసాద్ కు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు అడ్వైజరీ కమిటీ చైర్మన్ పదవి ప్రకటించినందుకు ఐఎన్టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈనెల 16న రాష్ట్ర ప్రభుత్వం గత 40 సంవత్సరాలుగా కార్మిక రంగంలో సేవలు అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, పొంగులేటి శ్రీధర్ బాబు సంజీవరెడ్డి జాతీయ అధ్యక్షులు ఐఎన్టీయూసీ వారి ఆశీస్సులతో మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చొరవతో జనక్ ప్రసాదుకు ఈ పదవి వరించినందుకు ఘనంగా సన్మానించి, వారి సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఎల్లవేళలా ఉండాలని భవిష్యత్తులో వారికి మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ధర్మపురి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గడ్డపల్లి దాస్, కేంద్ర నాయకులు బత్తుల పోశయ్య, ఎట్టం కృష్ణ, కే సదానందం, వైస్ ప్రెసిడెంట్ ఆర్ జీవన్, బ్రాంచ్ నాయకులు బుర జగన్మోహన్, సాగర్,నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఉత్త రమేష్, మండల రమేష్, భాస్కర్, తాళ్ల కుమార్, నరసయ్య, దాసరి నరసయ్య, రాజ్ కుమార్, సంపత్, మహేష్, రాజశేఖర్, సోము తదితరులు పాల్గొన్నారు

# ప్రజల జీవితాలు బాగుండాలని ఈ పొత్తు పెట్టుకున్నాం

## తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు

**టీ మీడియా, మార్చి 17, చిలకలూరిపేట :**



ఐదేళ్లలో విధ్వంస, అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి. రేపు వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు. ప్రజల ఆశీర్వాదం మాకు ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సభ భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణ సభ ఇదని, ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ అన్నారు చంద్రబాబు. ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు ఒకటయ్యాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుందన్నారు చంద్రబాబు. మూడు పార్టీ జెండాలు వేరైనా, అజెండా ఒక్కటే అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపించే పార్టీలని చంద్రబాబు స్పష్టం చేశారు.ప్రధాని మోదీ ఒక వ్యక్తి కాదని, దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న శక్తి అన్నారు చంద్రబాబు. మోదీ అంటే ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసం.. ప్రపంచ మెచ్చిన మేటి నాయకుడన్నారు. ప్రధాన మంత్రి అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచం మెచ్చిన మెరుగైన నాయకుడు మోదీ అని అన్నారు.
పేదరికం నిర్మూలన కోసం మోదీ చేస్తున్న కృషికి , ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలన్నారు. వికసిత్ భారత్‌కు ఇదే సరైన సమయం అన్న చంద్రబాబు.. అందుకు మనమంతా మోదీతో ఉండాలన్నారు. భారత్‌ను నెంబర్ 1గా మార్చే శక్తి మోదీకి ఉందన్న చంద్రబాబు, భారత్ శక్తివంతమైన జాతిగా చేయగల సత్తా ఆయనలో ఉందన్నారు. దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమస్యల వలయంలో కొట్టిమిట్టాడుతుందని గుర్తు చేశారు. 2014 విభజన తర్వాత సవాళ్లు, సమస్యలు అధిగమించామని, ఎన్డీయేలో భాగస్వాములయ్యాం. అనేక కార్యక్రమాలు చేశామన్నారు. 11 జాతీయ విద్యా సంస్థలను ఏపీలో నెలకొల్పామన్నారు. దేశంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని నిర్మాణానికి పునాదులు వేస్తే, మూడు ముక్కల మాటలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని ఆరోపించారు. పోలవరాన్ని గోదావరిలో కలిపారన్న చంద్రబాబు.. రాష్ట్రవ్యాప్తంగా సహజ వనరులు దోచేశారన్నారు. జె బ్రాండ్‌తో కల్తీ లిక్కర్ తెచ్చి అనేకమంది ప్రజలను బలితీసుకున్నాడని విరుచుకుపడ్డారు చంద్రబాబు.రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను జగన్ తరిమేశాడన్న చంద్రబాబు.. ఐదేళ్లలో రోడ్లు లేవు.. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధేలేదని ధ్వజమెత్తారు. ప్రజల గుండెల్లో మనశ్శాంతి లేదన్న చంద్రబాబు, బంగారు రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశాడని ఆరోపించారు. గతంలో లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశాడన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేసిన జగన్ అధికార దాహానికి బాబాయ్ బలయ్యాడన్నారు. ఇద్దరు చెల్లెళ్లు రోడెక్కి జగన్‌కు ఓటు వేయొద్దని చెప్పారంటే ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలన పరంగా ఎన్నో ఇబ్బందులు పడుతోందన్న చంద్రబాబు.. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే 400కు పైగా సీట్లు వస్తాయన్న చంద్రబాబు, ఏపీలో 25 సీట్లు గెలిపించే బాధ్యత మీదే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వానికి పట్టం కట్టి, రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలని చంద్రబాబు నాయుడు అభ్యర్థించారు.

## వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

### జిల్లెల చిన్నారెడ్డికి వినతిపత్రం

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి.రాష్ట్ర నామినేట్ చైర్మన్ లను బోయలకు కూడా ఇవ్వాలి.
తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల పైచిలుకు బోయలున్నారు వాల్మీకి బోయలు వెనుకబడి ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన 16 కార్పొరేషన్ ఫెడరేషన్ ప్రకటించింది. దాంట్లో వాల్మీకి బోయల పేరు లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 2009 సంవత్సరంలో వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేసినారు. ఈ ఫెడరేషన్ అదేవిధంగా కొనసాగుతుందనుకున్నాం.కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ ఎత్తేశారు. మొన్న తీసుకున్న క్యాబినెట్ నిర్ణయంలో వాల్మీకి ఫెడరేషన్ లేకపోవడం చాలా బాధ కలిగించింది. వాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్మాకు ఎస్టీ హోదా కచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచినారు. అంతేకాక తీవ్ర ద్రోహం కూడా చేసినారు. కావున వెంటనే కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వాల్మీకి ఫెడరేషన్ గురించి మరి వాల్మీకుల ఎస్టీ జాబితా ఏదైతే ఉందో ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడతాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఐక్యకరచరణ కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు, గొంది నాగార్జున, నరసింహనాయుడు,చిన్న అంజి, సురేష్, శివయ్య నాయుడు,వెంకటేష్. రామచంద్రయ్య, యశ్వంత్, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరూ ఒకే కుటుంబ సభ్యులుగా మెలగాలి

### ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు


**టీ మీడియా, మార్చి 17, మహానంది:**




రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు అందరూ ఒకే కుటుంబ సభ్యులుగా ఐక్యమత్యంగా మెలగాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులందరూ ప్రస్తుత రోజుల్లో అభద్రతాభావంతో, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని, జర్నలిస్టులు ఏ అధికార, ప్రతిపక్ష పార్టీలతో సంబంధం లేకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు వ్రాసే విధంగా, సంస్థలు కూడా ప్రోత్సహించాలన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు వార్తలు నిత్యము తెలియపరిచే జర్నలిస్టులు యూనియన్ గా ఏర్పడి ఎన్నో సమస్యలను ఎన్నో సందర్భాల్లో పరిష్కరించే విధంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ తరఫున పోరాడి విజయం సాధించామన్నారు. అనంతరం నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, కో కన్వీనర్ శివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మౌలాలి లు మహానంది మండల అధ్యక్షులుగా బత్తిని కృష్ణమూర్తి బాబు, ఉపాధ్యక్షులుగా భూమా మహేష్ బాబు, ట్రెజరీగా సయ్యద్ మహమ్మద్ రఫీ లను సభ్యులుగా వెంకటశివుడు, శీను,రాము నాగరాజు, నరసింహ, చంద్ర లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్ల, ప్రజాశక్తి డెస్క్ ఇంచార్జ్ చంద్రయ్య, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఏ. జగన్మోహన్ లు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌కు ఇడి మరోసారి సమన్లు


**టీ మీడియా, మార్చి 17, న్యూఢిల్లీ :**



ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆదివారం మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మార్చి 21న విచారణకు హాజరుకావాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు జారీ చేయడం వరుసగా తొమ్మిదో సారి. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు తొమ్మిదవ సమన్లు జారీ చేసినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఎనిమిది సార్లు సమన్లు జారీ చేసింది. వీటికి ఆయన స్పందించకపోవడంతో ఢిల్లీ కోర్టులో ఇడి రెండు ఫిర్యాదులు నమోదు చేసింది. దీనిపై శనివారం విచారణ సందర్భంగా కేజ్రీవాల్ కోర్టు ముందు హాజరయ్యారు. చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఆయనకు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. మరుసటి రోజే ఇడి తొమ్మిదో సారి కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం గమనార్హం. ఇడి సమన్లు చట్ట విరుద్ధమని పేర్కొంటూ కేజ్రీవాల్ హాజరుకావడానికి నిరాకరించారు. ఇదే కేసులో బిఆర్ఎస్ నేత కె.కవితను రెండు రోజుల క్రితం ఇడి అరెస్ట్ చేశారు.

## ఎలక్టోరల్ బాండ్లలో బీజేపీకే రూ.6,986కోట్లు..!

**టీ మీడియా, మార్చి 17, న్యూఢిల్లీ :**




ఎలక్టోరల్ బాండ్లపై భారత ఎన్నికల సంఘం ఆదివారం రెండో జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బీఐ సమర్పించిన డేటాను మరోసారి అందుబాటులో ఉంచినట్లు ఈసీ పేర్కొంది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీ పార్టీ రూ.6,986.50కోట్లు అందుకున్నది. 2019-20 మధ్య కాషాయ పార్టీకి రూ.2,555 కోట్లు బాండ్లు అందాయని ఈసీ డేటా తెలిపింది. బీజేపీ పార్టీ తర్వాత అత్యధికంగా మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ పార్టీకి రూ.1,397కోట్ల విలువైన బాండ్లు అందాయి. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా మొత్తం రూ.1,334.35 కోట్లను రీడీమ్ చేసింది. ఆ తర్వాత రూ.1,322కోట్లు బీఆర్ఎస్, రూ.944.50కోట్ల బీజేడీకి వచ్చాయి. తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా మొత్తం రూ.656.50కోట్లు అందాయి. ఫ్యూచర్ గేమింగ్ సంస్థ నుంచే రూ.509 కోట్లు డీఎంకే అందుకున్నది. అలాగే ఏపీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ రూ.4402.80కోట్లు, తెలుగుదేశం పార్టీ రూ.181.35కోట్లు వచ్చినట్లు ఈసీ డేటా పేర్కొంది.

